# మగాడు

నీరజకు రాంమూర్తితో పెళ్లయ్యి అయిదు సంవత్సరాలవుతోంది. రాంమ్మూర్తి ప్రభుత్వ కార్యాలయంలో గుమాస్తా. వక్కపొడి కూడా అలవాటులేని మంచి కొడుగ్గా అమ్మానాన్నల దగ్గర మెప్పుపొంది మంచి భర్తగా రెండేళ్లు మాత్రం మనగలిగాడు. ఇప్పుడు రాంమ్మూర్తి చెడిపోయాడు అని మీరనుకుంటే పొరపాటే. రాంమ్మూర్తికి వక్కపొడి అంటే ఇప్పుడూ అసహ్యమే. వచ్చిన చిక్కల్లా అతని భార్య నీరజతోనే. నీరజకు ప్రతి సాయంత్రం ఆరు గంటలకు మూరెడు మల్లెపూలతో గుమ్మంలో ప్రత్యక్షమయ్యే భర్తంటే బోర్ కొట్టింది. పెళ్లయిన కొత్తలో అలా వస్తున్న భర్తని చూసి మురిసిపోయింది. ఇప్పుడు అర్ధరాత్రి ఇంటికొచ్చేవాడే అసలైన మగాడు అనే స్థాయికి ఎదిగిన నీరజకు రాంమ్మూర్తిని చూస్తే విసుగేమరి. సహజం కూడా.

సాయంత్రం ఆఫీసు నుండి వచ్చిన భర్తకు కాఫీ ఇస్తూ "నేను ఏడు గంటలకొస్తాను. పక్కింటి దేవి గారింట్లో వి.సి.పి. చూసి వస్తాను. ఎటూ మన బతుక్కి వి.సి.పి. కొనేంత స్తోమత లేదుగా" అంటూ భర్త సమాధానం కోసం కూడా చూడకుండ
లను జడలో తురుముకుంటూనే గడపదాటే భార్య కూడా అలవాటయి పోయింది రాంమ్మూర్తికి.

భార్య అలా తనను విడచి వెళ్లిపోతున్నందుకు కాదు అతని బాధ. అక్కడ దేవిగారు నీరజను చూసి ఏమనుకుంటారోననేదే — తద్వారా తనని చేతకాని వాన్ననుకుంటారేమోనన్న బాధ రాంమ్మూర్తిని అనుక్షణం వేధిస్తుంది. దేవిగారు తనని చూసే జాలిచూపులే ఈ బాధకు కారణం

హైదరాబాద్ వచ్చిన కొత్తలో ప్రస్తుతం రాంమ్మూర్తి వుంటున్న ఇంట్లో వాళ్ళ కొలీగ్ వుండేవాడు. అతను సొంతగా ఇల్లు కట్టుకుని ఖాళీ అయిన పోర్షన్‌ను కొత్తగా వచ్చిన రాంమ్మూర్తికి చూపెట్టాడు. అప్పటి నుండి నేటి వరకూ ఓనరయిన దేవితో ఒక్కమాట తేడా కూడా రాలేదు. దేవి భర్త అమెరికాలో డాక్టర్. సంవత్సరానికి ఓసారి వచ్చి వెళ్తుంటాడు. ఆయన పంపే డబ్బుతో ఇక్కడ ఈవిడ ఆస్తులు కొనడం చేస్తుంటుంది. అటువంటిది తన భార్య ఆమె దగ్గర సినిమా చూడటానికి వెళ్తుంటే ఏం చేయాలో అర్థమవడంలేదతనికి. తన భార్యంటే వల్లమాలిన ప్రేమ రాంమ్మూర్తికి. అందుకే నీరజ ఏం చేసినా మౌనంగా వుంటున్నాడతను.

అలవాటు ప్రకారం స్నానం చేసి పేపర్ ముందేసుకోవడం, ఏడున్నరకి నీరజ రాగానే వంటచేసి, ఇద్దరూ 'మౌనం'గా తినడం. రాత్రిళ్లు ఏదో మొక్కుబడిగా పని పూర్తి చేసుకోవడం ఇదీ రాంమ్మూర్తి దినచర్య.

ఓరోజు పక్కనే పడుకున్న నీరజతో ప్రేమగా "మనం ఇక ఫ్యామిలీ ప్లానింగ్‌కి స్వస్తి చెప్దాం" అన్నాడు.

"నాకే మూడు పూటలా తిండి పెట్టడానికి కష్టమవుతుంది మీకు. ఇక మూడో మనిషికూడానా నా మొఖానికి" అంటూ అటు తిరిగి పడుకుందామె.

రాంమ్మూర్తికి నిస్సత్తువ ఆవహించింది.

గొంగళిపురుగు పై చెయి వేసినట్లు అనిపించి విదాల్చి తన చేతిని నీరజ నడుం మీద నుండి తీసివేసాడతను.

అది మొదలు ఇద్దరూ పక్కమీద ఎడమొఖం పెడమొఖంగానే వుంటున్నారు.

ఒకరిపట్ల ఒకరికి తీవ్ర అసంతృప్తి అగ్గిపుల్లలా ప్రారంభమై దావానలంలా వ్యాపించింది.

భార్య మీద రాంమ్మూర్తికి ఎటువంటి కోపం లేదు. కదిలించుకుంటే ఎక్కడ కస్సుమంటుందనే భయంతోనే మౌనంగా ఉంటున్నాడతను.

భర్త మౌనాన్ని ఆసరాగా తీసుకున్న నీరజ స్వేచ్ఛకు హద్దులేకుండా పోయింది. ఈ స్వేచ్ఛా నేపథ్యంలోనే వేణు పరిచయం.

వేణు దేవిగారి తమ్ముడు. బి.ఇ పూర్తిచేసి అమెరికా వెళ్లే ప్రయత్నంలో వున్నాడతను. వి.సి.పి. చూడటానికి తమ ఇంటికొస్తున్న నీరజను మొదట్లో చాలా గౌరవించాడు.

కానీ నీరజ ప్రవర్తన అతనికి ఆమెపట్ల గౌరవాన్ని పారదోలి ఆస్థానంలో కోరిక ప్రబలింపజేసింది.

పర్యవసానం — మెల్లిగా కళ్లు కలిపాడు.

ఆశ్చర్యం!

నీరజ నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేసరికి ఉబ్బిపోయాడు — ఎవరెస్ట్ శిఖరాన్ని తన బాల్కనీ ఎక్కినంత ఈజీగా ఎక్కినట్లు ఫీలయ్యాడు. మరుసటి రోజు గుడిలో తన పేర అర్చన చేయించమని అక్కనీ, అమ్మనీ పంపి తనొక్కడే ఇంట్లో వున్నాడు.

టైం చూసుకున్నాడు వేణు. ఆరూ యాభై ఇంకా పది నిమిషాలు — పదియుగాలనిపించిందతనికి. గుమ్మం వేపు చూస్తూ, అటు ఇటూ రెస్ట్‌లెస్‌గా తిరుగుతున్నాడతను.

వేణుకి నవ్వొచ్చింది — ఇది వరకు నీరజను చూస్తే తనకూ ఇటువంటి భార్య వుంటే చాలని రాంమ్మూర్తిపై అసూయపడేవాడు — ఇప్పుడు — రాంమ్మూర్తి మీద జాలి — ఆమె ఎదురయితే తలొంచుకొని వెళ్ళిపోయాడే తప్ప ఎప్పుడూ కన్నెత్తి ఆమెను చూడలేదతను. రామ రామ నీరజ — తనకు వినిపించేట్లుగా నవ్వడం — అనవసరంగా, అసందర్భంగా సిగ్గుపడడం, తన అక్కని వదిన అంటూ సంబోధించడం ఇవన్నీ ప్లస్ పాయింట్లుగా అనిపించి ఫ్రెండ్స్‌తో ఈ సమస్య గూర్చి సమాలోచనలు జరిపి వాళ్ల ప్రోత్సాహంతో ముందుడుగు వేసాడు.

తలుపు తీసిన చప్పుడు వినిపించగానే ఉద్వేగంగా అటువేపు చూసాడు. ఆకుపచ్చ షిఫాన్

రవి కొలికపూడి

చీర, అదే రంగు జాకెట్టు, తలలో కనకాంబరాల తో అపర రతీదేవిలా వస్తోంది నీరజ.

వేణులో చెప్పలేని టెన్షన్ — ఇంటర్వ్యూ కెళ్ళి తన పేరు పిలవగానే అనుభవించే టెన్షన్ కూడా ఇటువంటిదేనేమోననుకున్నాడతను.

"వదిన లేరా?" నవ్వుతూ అంది నీరజ.

"లేదు గుడికెళ్లింది — అమ్మ కూడా వెళ్లింది" చెప్పాడు.

"సరే..." అంటూ వెనుదిరిగి ఓమారు వేణువైపు చూసిందామె.

అలా చూడగానే జడలోని కనకాంబరం ఆమె నడుం దగ్గర చీరెకు అంటుకుంది వేణు ధైర్యం చేసి రమ్మన్నట్లుగా సైగ చేసాడు. నవ్వింది

గర్వం. అహం సమపాళ్లలో కలిపిన నవ్వది.

నెమ్మదిగా వెనక్కి తిరిగి సోఫాలో కూర్చుంది.

"కె...కేసెట్ చూస్తారా..." అన్నాడు వేణు. ఏం మాట్లాడకుండా పెదాల్ని బిగపట్టి కొంటెగా వేణువైపు చూసిందామె. ఇటువంటి స్త్రీలను టాకిల్ చేయడం మగాడికి అగ్నిపరీక్షవంటిదేమో—

మౌనంగా ఉంటే మగాణ్ణికానేనుకుంటుంది— రెచ్చిపోతే — దురదృష్టవశాత్తూ ఎదురు తిరిగితే అభాసు పాలవుతాను. ఎలా.. ఆలోచించాడు వేణు.

నీరజ పైట స్థానభ్రంశం చెందింది.

మెడ నుండి గుండెల వరకూ వున్న గ్యాప్ చాలా ఎక్కువామెకు. హాలీవుడ్ స్ట్రక్చర్ అనుకున్నాడతను.

"మీ గుండెల మీద వున్న పుట్టుమచ్చ చాలా బాగుంది" అన్నాడు గొంతు పెగల్చుకొని.

"కేసెట్ చూద్దామా?" అంది లేచి నిలబడి.

"సారీ..." అన్నాడు కంగారుగా లేచాడు.


"నో సారీ.. మనలో మనకేమిటి?" అందామె హస్కీగా.

గభాల్న వేణు నీరజ పెదాలందుకున్నాడు. ఆమె చేతులు వేణు నడుంని చుట్టేశాయి. రెండు నిమిషాలు తమకంగా, ఆబగా, ఆర్తిగా ఇద్దరూ పెనవేసుకుపోయారు.

ఇంతలో గేటు చప్పుడు కాగానే ఇద్దరూ చివాల్న విడిపోయి ఒకరి మొఖాలొకరు చూసుకున్నారు.

"రేపు మధ్యాహ్నం ఇంటికిరా" అంటూ టి.వి. ముందు కూర్చుంది నీరజ.

దేవిగారు, ఆమె తల్లి వచ్చి "ఎంత సేపయ్యిందమ్మాయ్ వచ్చి" అంటూ నవ్వుతూ నీరజ తలలో మూరెడు మల్లెలు తురిమింది.



"ఇప్పుడే వదినా..." అంటూ నవ్వుతూ చెప్తున్న నీరజ వైపు ఆశ్చర్యంగా చూసాడు వేణు.

తనకింత వరకూ గుండెదడ తగ్గలేదు.

నీరజ మాత్రం అసలేం జరగనట్లు ఎంతహాయిగా నవ్వగలుగుతోంది అనుకున్నాడతను.

ఆరోజు ఎనిమిదిన్నరకి లేచి ఇంటికెళ్లింది నీరజ.

ఇంటిలోపలకి వెళ్లగానే పేపర్ ముఖం మీదకు వేసుకొని నిద్రపోతున్న రాంమమ్మూర్తిని చూసి జాలిపడలేదామె— బుద్ధావతారం అని విసుక్కుంది.

ఆమెకు రేపు మధ్యాహ్నం ఎప్పుడు అవుతుందా? అనే ఆలోచన తప్ప మరోకటి లేదు.

నీరజలో కొత్త ఉత్సాహం — ఏదో తెలియని పులకింత.

వంట చేసావనిపించి భర్తని లేపింది.

నిశ్శబ్దంగా భోంచేస్తూ అన్నాడు రాంమ్మూర్తి

"రేపు ఆఫీస్‌లో చిన్న ఫంక్షన్ వుంది. అందరూ ఫ్యామిలీలతో వస్తున్నారు. తొందరగా లేచి రెడీ అవ్వు. రేపటికి చీరె కూడా తెచ్చాను అల్మారాలోవుంది చూస్కో" అంటూ చేయి కడిగేసి బెడ్‌రూంకెళ్లిపోయాడతను.

నీరజకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. అమెరికా ప్రెసిడెంట్ వచ్చి తనింటికి ఇన్‌వైట్ చేసినా వచ్చే పరిస్థితి లేదామె.

"ఉదయం కాదు పార్టీలంటే సాయంత్రాలే మోకదా" అందామె.

"కాదు— మధ్యాహ్నం లంచ్ అక్కడే" అంటూ అటు తిరిగి పడుకున్నాడు రాంమ్మూర్తి

నీరజ రేపు భర్తతో ఆఫీస్ కెళ్ళకుండా ఉండేందుకు ఏం చెప్పాలో తెలియట్లేదు.

ఆలోచిస్తోంది....

"రేపు నేను దేవిగారితో షాపింగ్‌కి వస్తానని చెప్పాను. పాపం ఆమె చలా రోజుల్నుండి బతిమా..."

"వద్దు...నీతో రావడం నాకిష్టంలేదు అని నిజం చెప్పు — అంతేగానీ మనిద్దరి వెధవ గొడవల్లో ఆవిడెందుకు పాపం. నువ్వు రావద్దు...సరేనా..." అన్నాడు ఆమె మాటల్ని మధ్యలో తుంచేసి.

"ఇష్టంలేదని చెప్పడానికి నేనేంభయపడను. షాపింగ్‌కి వేళ్లేది నిజం కనుక చెప్తున్నాను" విసురుగా ఇటు తిరిగి పడుకుంది నీరజ.



## సంజయ్‌తో లీసా!

నేను జైపూర్‌లో ఉన్నపుడు సంజయ్ దత్ మిత్రుడు సంజుబన్సాల్‌తో కలిసి ఉండేదాన్ని. ఒకరోజు నన్ను సంజు తన షూటింగ్ తర్వాత నన్ను డ్రాప్ చేస్తానన్నాడు.

అలా పరిచయం పెరిగింది. ఇప్పుడు నేనేంటో, నాలో ఉన్నదేంటో అంతా సంజుకి తెలిసిందే — అంటూ సంజయ్ దత్‌తో తన సంబంధం విషయం వివరిస్తోంది అందాల మోడల్ లీసారే.

రాంమ్మూర్తి ఆరాత్రి నిద్రపోలేదు.

భార్య ప్రవర్తన అతన్ని తీవ్రమనస్తాపానికి గురిచేసింది. నీరజకు ఈ మధ్య అతనంటే ఎందుకింత అయిష్టత ఏర్పడింది—

అతిసాధారణమైన బడిపంతులి నాలుగో సంతానం నీరజ— ఒక విధంగా తనలాంటి ప్రభుత్వ పర్మనెంట్ ఉద్యోగి కట్నం లేకుండా చేసుకోవడం ఆమె అదృష్టమనే చెప్పాలి. మరి... ఎందుకు... ఎందుకిలా...

రాంమ్మూర్తి ఆలోచనలు ఇలా ఉంటే నీరజ రేపు వేణుతో గడిపే మధుర (?) క్షణాలు గూర్చి వేడిగా ఆలోచిస్తోంది.

వేణు తనని ఎక్కడి కయినా తీసుకొని వెళ్ళడానికి కూడా సిద్ధపడతాడు. అతనిలో ఆమాస్లినెస్ వుంది. ఈబుద్ధవతారంలా 'కావ్' కాదు. అసలు సాఫ్ట్‌నేచర్ అనే వాళ్లు లేరు. అటువంటి వాళ్లు వున్నా వారు పిరికితనంతో సాఫ్ట్‌నెస్ అలవాటు చేసుకునేవారే. అసలు ఈ బుద్ధవతారంతో సంతానం కలగనందుకు తన అదృష్టానికి మురిసిపోయింది నీరజ.

రేపు వేణువెళ్లిపోదాం రమ్మంటే పిల్లలు ఓ జంజాటం అయ్యేవారు.

భార్య భర్తల ఆలోచనలు ఉత్తర దక్షిణాలుగా వున్నా సూర్యుడు తూర్పున మాత్రం ఉదయించకమానలేదు. పొద్దునే పాలవాడి కేకతో మెలకువ వచ్చిన నీరజకు పక్కన భర్తలేక పోవడంతో ఓక్షణం ఆశ్చర్యపోయింది.

రోజూ ఎనిమిది గంటలకి గానీ లేవని రాంమ్మూర్తి బయట బాల్కనీలో పేపర్ చదువుతూ కూర్చోవడం ఎందుకో నీరజ మనసు చివుక్కుమంది ఓ క్షణం.

అదీ క్షణకాలం మాత్రమే.

గిన్నె తీసుకొని పాలు పోయించుకుని తిరిగి వెళ్తూ — మొగుడివైపు చూసి —

"వాడలా కేకలేస్తుంటే పాలు తీసుకోవమ్మగా" అంటూ విసురుగా లోపలికి వెళ్లిపోయింది.

రాంమూర్తి మాట్లాడలేదు — మౌనంగా బాత్‌రూంలోకెళ్లి స్నానంచేసి ఆఫీస్‌కి బయుల్దేరాడు.

"అపుడే ఎక్కడికీ?" అందామె.

"ఆఫీస్‌కి" అని జవాబు కోసం ఎదురు చూడకుండా బయటకి నడిచాడు.

నీరజ భర్త వెళ్లపోతున్నందుకు కంగారు పడలేదు — మళ్లీ కొంపదీసి మధ్యాహ్నం వస్తాడేమోనని కంగారుపడింది.

అందుకే — పరుగున భర్త దగ్గరకొచ్చి "కాఫీ తాగివెళ్లండి—మళ్ళీ సాయంత్రమే కదా వచ్చేదీ" అంటూ భర్త ముఖంలోకి చూసింది.

"సాయంత్రం కాదు— రాత్రికి ఆలస్యం అవుతుంది" అంటూ వెళ్లిపోయిన భర్తవైపు తృప్తిగా చూసిందామె.

పనులన్నీ చకాచకా చేసేసింది.

స్నానం చేసి — అల్మారా తెరవగానే కొత్త చీర పాలిథిన్ కవర్‌లో ఉంది—

కవర తీసి చూడగానే కుంకుమరంగు జరీ చీరె — తనకిష్టమైన రంగది—

తృప్తిగా ఆ చీరెను గుండెలకాన్చుకుంది—

అద్దంలో చూసుకుంటూ చీరెను గంటసేపు కట్టుకుంది.

(ఇక్కడ చీరెను ఎలా కట్టుకుందీ ... ఏవి భాగాలు కనపడ్డాయి అవి ఎలా ఉన్నాయి అని రాయడం వేస్ట్ నీరజ విషయంలో. ఆమెకు సాటిస్త్రీ సైతం అసూయపడే పర్సనాలిటీవుంది. లేనివాళ్లకైతే నాలుగు కలిపించి పొగడొచ్చు. అందుకే ఆమె నగ్న సౌందర్యాన్ని రాయిదల్చుకోలేదు — రచయిత)

టిఫిన్ చేసేసి — వాచీ చూసుకుంది. పదకొండూ ఏభై!!

నీరజలో అసహనం — ఇప్పుడు రావద్దు కదా— అనవసరంగా టైం వేస్ట్—

గేటు చప్పుడయింది — ఉలిక్కిపడి కిటికీ లోంచి చూసింది—

వేణు—

జీన్స్ ప్యాంట్, పింక్ షర్ట్ టక్ చేయకుండా వదిలేసి హుందాగా వస్తున్నాడు.

నీరజ గుండెలు దడదడలాడాయి.

స్వప్నం సాక్షాత్తూ ఎదుట జరుగుతున్న ఫీలింగ్.

లోపలకొచ్చి కూర్చునే వరకు వేణుని మాట్లాడించలేదు.

నీరజవైపు చూసాడతను— తనెంత అదృష్టవంతుడు— అదే అన్నాడు ఆమెతో — సిగ్గుపడింది నీరజ—

ఎందుకో వేణుకి ఆ సిగ్గులో స్వచ్ఛత కరువైందనిపించింది.

తన ఫ్రెండ్ చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.

"ఆంటీలను నమ్మొద్దు బాసూ— నీకొంప ముంచేస్తారు— ఆవేశంలో ఎక్కడా కమిట్ కాకు — నిర్ణయాలు తీసుకోకు పనికాగానే వెంటనే ఇల్లు చేరు— బెస్టాఫ్‌లక్"

"ఏంటీ మౌనంగా ఉన్నావ్?" జుట్టులోనికి వేళ్లు పోనిచ్చి అడిగింది నీరజ.

వేణు తల ఆమె చీరెకూ, జాకెట్‌కు మధ్య గ్యాప్‌లో వుంది.

పియర్స్ సోప్ వాసన మత్తెక్కిస్తోంది.

అంతే—తమకంగా

అల్లుకుపోయాడామెను.

"ఏయ్ ... ఇది హాలు..." అంటూ వారించబోయింది నీరజ.

"వన్నాపకు నీరూ.. ఎవరొచ్చినా సరే.. మనల్ని వేరు చేయలేరు... మనం పెళ్లి చేసుకుందాం నీరజా.. ప్లీజ్ నీ మొగుడికి విడాకులిచ్చేయ్. .." అన్నాడు.

"విడాకులివ్వడం అంత తేలికాదు వేణూ. .." గోముగా అతని తలను తన గుండెల మీదకు లాక్కుని అందామె.

"ఎందుక్కాదు? మీకు పిల్లల్లేరు కదా.. రామ్మూర్తి మగాడు కాడని చెప్పు.. కోర్టు వెంటనే విడాకులు మంజూరు చేస్తుంది" జాకెట్ హుక్స్ తొలగిస్తూ అన్నాడు.

"నిజమా..." అతనికి సహకరిస్తూ అందామె.

"నిజం" అని ఆమె నగ్నశరీరాన్ని కోర్కెతో చూస్తూ నవ్వాడు.

## కొండముచ్చు

"ఏరా గోపీ! మీ అక్కయ్య అరుగు మీద కూర్చోని అష్టమావం వస్తే మోస్తుంది ఎందుకని?" అని అడిగాడు రాజు హీరోలా పోజుపెట్టి.

"మా అక్కయ్యకు 'కొండముచ్చు'లంటే చాలా ఇష్టమండి" అని వినమ్రతగా అన్నాడు గోపి.

—పురిని నారాయణమూర్తి

"థాంక్యూ వేణూ... ఇన్నాళ్లూ ఆ బుద్ధవతారంతో ఎలా ఉన్నానో..."

"ఇప్పుడతని గొడవెందుకునీకు" అంటూ అమాంతంగా ఆమెని ఎత్తుకొని బెడ్‌రూంలోకి దారితీశాడు.

బెడ్ మీద వారిద్దరే—

ప్రపంచమంతా ఆవరుపే అయినట్టూ ఇక ప్రపంచంలో మరెవరూ లేనట్టూ తామిద్దరే... సృష్టికి ప్రతీకల్లా... ఒకరితో ఒకరు ఆబగా ఇమిడిపోతున్న క్షణంలో—

తలుపు చప్పుడయింది...

వేణు కంగారుగా లేవబోయాడు. నీరజ మత్తుగా నవ్వుతూ మీదకు లాక్కుంది.

చప్పుడు పెద్దదవుతోంది...

చప్పుడు ఆగలేదు— మరింత గట్టిగా వినిపిస్తోంది.

విసుగ్గా లేచి చీరె చుట్టుకుంది — జాకెట్ వేసుకొని — వేణుని అటాచ్డ్ బాత్‌రూం లోపలికి తోసేసి తలుపు తీసింది—

ఎదురుగా రామ్మూర్తి...

అనితలో కోపం ఇంత స్థాయిలో ఎప్పుడూ చూడలేదు నీరజ.

కంగారు పడింది— ఏం మాట్లాడకుండా ఆ గుమ్మానికి అడ్డుతొలగింది—

"మన పెళ్ళికి ప్రెజెంట్ చేసిన గ్లాస్ సెట్ ఇవ్వు— ఆఫీస్‌కి తీసుకెళ్తాను" అన్నాడు సోఫాలో కూర్చుని.

నెమ్మదిగా రామ్మూర్తి ముందుగా వెళ్తున్న నీరజ వైపు ఓ నిమిషం చూసిన తన భృకుటి ముడిపడింది.

తను తెచ్చిన చీర.. తిరగేసి కట్టుకుందేమిటి? ఎందుకో రామ్మూర్తి మనసు కీడు శంకించింది—

"ఆగు..." అన్నాడతను.

నీరజ గుండె ఆగిపోయింది.

"ఏంటీ... చీరె తిరగేసి కట్టుకున్నావ్? అన్నాడు

అదే పొరపాటు చేసింది— దొరికిపోయింది.

"నా ఇష్టం వచ్చినట్టు కట్టుకుంటాను — మీరొచ్చిన పనేదో చూసుకొని వెళ్లండి" లేని ధైర్యం కూడదీసుకొని అంది— విసురుగా టీపాయ్ మీదున్న పేపర్ తీసుకుంటే యమహా కీస్ అందాలోంచి కిందపడ్డాయి.

వాటివైపు, భార్యవైపు చూసి — నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ బెడ్ రూంలోకి వెళ్లాడు.

రామ్మూర్తి తల తిరిగి పోతుంది—

భూమి చీలిపోయి తను కూరుకుపోతే బాగుణ్ణని పిస్తోంది.

బెడ్‌షీట్ నలిగిపోయి అస్తవ్యస్తంగా వుంది—

బాత్‌రూంలోంచి సిగరెట్ వాసన వస్తోంది —

నెమ్మదిగా వెళ్లి సుతారంగా ఆ బాత్‌రూం తలుపు తట్టాడు — వెంటనే తెరచుకుంది —

గుమ్మంలో నిలబడిన రామ్మూర్తిని చూసి ఉలిక్కిపడ్డాడు వేణు.

రామ్మూర్తి పళ్లు కొరుకుతూ — వేణు కాలర్ పట్టుకొని బెడ్ మీదకు విసిరేశాడు.

ఆపడానికి రాబోయిన నీరజను చెంపపై అయిదేళ్లు తేలేట్టు కొట్టగానే — మూలకు పడిందామె.

వేణు నెమ్మదిగా లేచాడు. జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించాడు. విలాసంగా పొగను పైకి వదుల్తూంటే మురిపెంగా చూస్తున్న నీరజను చూసి ఒళ్లు జలదరించింది రామ్మూర్తికి.

"చూడండీ..." అంటూ ప్రారంభించాడు వేణు.

"ముందు నీ పెళ్లాన్ని అదుపులో పెట్టడం నేర్చుకోండి" అంటూ విసురుగా బయటకెళ్లిపోయాడు.

"స్నానం చేసిరా నీరజా... ఆఫీస్‌కెళ్దాం... ఇంత దారుణమైన ఎదురు దెబ్బ తగిలాక కూడా మళ్లీ తప్పు చేయదన్న నమ్మకం నాకుంది. బయల్దేరు త్వరగా" అంటూ హాల్లోకి నడుస్తున్న భర్త కాళ్ల మీద పడింది నీరజ.

◆